# ప్రజాజ్యోతి



## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

బుధవారం 01-10-2025 పేజీలు : 8




## స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్

# గందరగోళం

**వరంగల్, సెప్టెంబర్ 30**

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌పై గందరగోళం నెలకొంది. మండల, జిల్లా పరిషత్ ఎన్నికల ఫలితాలు వెలువడక ముందే గ్రామ పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంపై అధికార కాంగ్రెస్ పార్టీ సహ వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు అవాక్కవుతున్నారు. మండల, జిల్లా పరిషత్ ఎన్నికలకు, పంచాయతీ ఎన్నికలకు పొంతన లేకుండా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ గందరగోళంగా ఉందనే అభిప్రాయలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఈ షెడ్యూల్ వల్ల పోటీ చేసే అభ్యర్థులు, ఓటర్లు అయోమయానికి గురయ్యే పరిస్థితి ఏర్పడింది. గతంలో ఎన్నడూ ఈ విధంగా ఎన్నికల షెడ్యూల్ విడుదల కాలేదని ఆయా పార్టీలకు చెందిన నాయకులు అంటున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ మొదటి విడత ఎన్నికల నోటిఫికేషన్ అక్టోబరు 9వ తేదీన, రెండవ విడత అక్టోబర్ 13వ తేదీన జారీ కానున్నది. అదే రోజు నుంచి 11, 15వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు.



7

దసరా(రావణ వధ) ఉత్సవాల

### ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

- ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

**వరంగల్, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):**

నగరంలోని ఉర్సు గుట్ట రంగలీల మైదానం వద్ద సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, డిసిపి షేక్ సలీమా, ఏఎస్పి శుభం ప్రకాష్ లతో కలిసి రంగలీల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు.



పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ

### సమన్వయంగా పని చేయాలి

4 లో..

## మృతుల కుటుంబాలను పరమార్శించిన కోటగిరి సతీష్ గౌడ్

**టేకుమట్ల సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలంలోని రాఘవరెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ప్రధానకార్యదర్శిబోనగిరితిరుపతిఅ తండ్రి బోనగిరి రాజయ్య, అలాగేరామకృష్ణాపూర్(వి)గ్రామంలో అల్లకొండ రాజయ్య మరణించగా వారి పార్థివా దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరమర్శించి మనోదర్యాన్ని కల్పించి అంతిమయాత్రలో పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్.వారివెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవిందర్,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నాంపెల్లి వీరేశం,మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య,మాజీ జిల్లా యూత్ అధ్యక్షుడు బండ శ్రీకాంత్,సీనియర్ నాయకులు దొంతుల శ్రీనివాస్,సంగి రవి,మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్,గొల్లెపెల్లి వెంకటేశ్వర్లుగౌడ్,వంగ కుమార్ స్వామిగౌడ్,ప్రభాకర్ గౌడ్,యూత్ మండల అధ్యక్షులు అనిల్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలుతో విగ్రహాలకు ముసుగులు

**వెంకటాపురం,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :**రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది.ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో మంగళవారం వేంజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఆధ్వర్యంలో సిబ్బంది మండల కేంద్రంలో వివిధ పార్టీల జెండాలు,తోరణాలు తొలగించి రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు వేశారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అనుమతి లేకుండా ఏ రాజకీయ పార్టీ ఎలాంటికార్యక్రమాలు నిర్వహించరాదని, ఎవరైనాఎన్నికల నియామవలిని ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.



## ఇనుగుర్తి మండల అభివృద్ధిలో ముందుంటా

**- రాజ్యసభ సభ్యులు రవిచంద్ర**

**- ఇనుగుర్తి మండలానికి పోలీస్ స్టేషన్ ను మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిన ప్రభుత్వం**

**వరంగల్, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):**తన స్వస్థలం ఇనుగుర్తి గ్రామాన్ని మండలంగా సాధించడంలో గత ప్రభుత్వంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ ని ఒప్పించి మెప్పించి ఇనుగుర్తి మండలాన్ని సాధించడంలో తన వంతు కృషి చేసినట్లు బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలిపారు. మండలం ఏర్పడిన తొలినాళ్లలోనే కావలసిన రావలసిన అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతూ సంబంధిత శాఖలకు లేఖలు రాసినట్లు గుర్తుచేశారు. ఇప్పటికే ఇంటిగ్రేటెడ్ స్కూలు నిర్మాణానికి మరియు పలు గ్రామాలకు రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు,కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకీ తన ఎంపీ నిధులు కేటాయిస్తూ మండల అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్నట్లు తెలిపారు. అదే కోవాలో ఇప్పుడు మండల కేంద్రానికి నూతన పోలీస్ స్టేషన్ మంజూరైనట్లు పేర్కొన్నారు. కేసముద్రం మరియు నెల్లికుదురు మండలాల నుండి మొత్తం 13 గ్రామాలను ఇనుగుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోకి మారుస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల నేపథ్యంలో నూతన పోలీస్ స్టేషన్ మంజూరు పట్ల ఇనుగుర్తి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన రాజ్యసభ సభ్యులు మద్దిరాజు రవిచంద్ర కు, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# రంగశాయిపేటలో రావణవధ కు ఏర్పాట్లు పూర్తి

**- దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి దామరకొండ కరుణాకర్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** విజయదశమి పండుగ సందర్భంగా అక్టోబర్ 2వ తేదీ గురువారం సాయంకాలం రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో రావణవద కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు రంగశాయిపేట దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ తెలిపారు. మంగళవారం స్థానిక మహంకాళి గుడి ఆవరణలో ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్, ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ లు ఉత్సవ సమితి ప్రతినిధులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం 36 ఫీట్ల ఎత్తైన రావణ ప్రతిమను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ రకాల ఆకర్షణీయ బాణసంచాలను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ రావణ వధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ రావు, విశిష్టఅతిథిగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్, గౌరవ అతిథులుగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, శాసనమండలి సభ్యులు బసవరాజు సారయ్య, ప్రత్యేక అతిథులుగా 10వ అడిషనల్ సికింద్రాబాద్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ డాక్టర్ కంచ ప్రసాద్, సీనియర్ నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, సీనియర్ పాత్రికేయులు శంకేసి శంకర్రావు లు విచ్చేస్తున్నారని అన్నారు. కమిటీ ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ రోజున సాయంత్రం 6 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో జమ్మిపూజ నిర్వహించి మహంకాళి ప్రాంగణానికి చేరుకుంటామని అనంతరం సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశామని అన్నారు. కావున రంగసాయిపేట శంభునిపేట ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుండి ప్రజలందరూ అధిక సంఖ్యలో ఈ రావణ వధ కార్యక్రమానికి విచ్చేసి తిలకించి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్ రావు, మండల లక్ష్మయ్య, మదుపోజు రామ్మూర్తి, బివి రామకృష్ణ ప్రసాద్, వలుపదాసు రాజశేఖర్, శంకేశి వెంకటేశ్వర్లు, కంచ రమేష్, పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, బక్కి వంశీ, పస్తం బిక్షపతి, చిమ్మని చంద్రమౌళి, పాకాల రాజేందర్, పూసల కిరణ్, కన్నెబోయిన కుమార్, ఏలుగు అశోక్, అవునూరి కుమార్, అల్లం వీరస్వామి, ఇట్టబోయిన ప్రదీప్, విజయగిరి మాల్యాద్రి, కర్నే రవీందర్, అంబటి రమేష్, మహంకాళి దేవాలయ ప్రతినిధులు పాకాల చక్రపాణి, లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**దుర్గమ్మ తల్లి దీవెనలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి**

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమలయ్య పల్లి గ్రామంలో మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు కార్యక్రమంలో పాల్గొని పూజా అధికాలను నిర్వహించడం జరిగిందని అన్నారు. మండల ప్రజలంతా సుఖసంతోషాలతో అష్టైశ్వర్యాలతో అభయ ఆయురారోగ్యాలతో ఆ దుర్గమ్మ దీవెనలు ప్రతి ఒక్కరిపై ప్రసాదింప చేయాలని భగవంతుని ప్రార్థించినట్లు తెలిపారు. సందర్భంగా మ%శీ%త్రికి ఆలయ పూజారులు ఆశిర్వచనాలు అందించారు. అనంతరం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ అధినేత



శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో గ్రామ టిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ ప్రజలు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 వన్ లో సబ్ కలెక్టర్ గా ఉద్యోగం సాధించిన యువకుడు

**- విలాయత్ అలీని అభినందించిన మిత్రబృందం**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):** అయినవోలు మండలం పున్నేలు గ్రామం ప్రస్తుతం వరంగల్ నగరం మండి బజార్ ప్రాంతంలో నివాసం ఉంటున్న ఎండి మహబూబ్ అలీ షమీం దంపతుల కుమారుడు విలాయత్ అలీ ఇటీవల ప్రకటించిన గ్రూపు వన్-బి సి-ఈ కేటగిరీలో స్టేట్ మొదటి ర్యాంక్ సాధించి మంచిర్యాల జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా నియమితులయ్యాడు. నిరుపేద కుటుంబంలో పుట్టి, పిన్న వయసులోనే ఉన్నతమైన ఉద్యోగం సంపాదించి, చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించాడు ఆ యువకుడు. ఈ సందర్భంగా మహబూబ్ అలీ కుటుంబ ఆత్మీయ మిత్రబృందయంగళవారం మండి బజార్ లోని వారి నివాస గృహంలో విలాయత్ ను శాలువా కప్పి పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి ఏజెంట్స్ యూనియన్(లియాఫీ) వరంగల్ 2 బ్రాంచ్ అధ్యక్షులు ఆకుల కుమారస్వామి, అఖిల భారత గ్రామీణ తపాలా ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షులు బొద్దున వెంకటేశ్వర్లు, పిట్ట రాజు, టి.కమలాకర్, ఏ రవి ప్రసాద్, కే.పరమేశ్వర్ తదితరులు ఉన్నారు.

# దసరా వెలుగులు నింపిన నిస్వార్థ సేవకుడు

**- గిరిజనులకు బట్టల పంపిణీ చేసిన ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతీ**

**- ఆనందంలో మునిగిన గిరిజనులు**

**- సల్లంగ ఉండు బిడ్డ అని దీవనార్తులు**


**మహాముత్తారం,సెప్టెంబర్ 30. ప్రజాజ్యోతిః** మండలంలోని సింగారం గ్రామ పంచాయితీ పరిధిలోని అడవి లోపల ఉన్న మద్దిమడుగు గ్రామంలోని ఆదివాసి గిరిజనుల కుటుంబాలకు దసరా పండుగ సందర్భంగా కొత్త బట్టలు ఇవ్వాలనే ఉద్దేశ్యంతో ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ మారుతీ తన బృందంతో బయలు దేరాడు. గిరిజనుల ఊరికి వెళ్లడానికి సరైన రోడ్డు సౌకర్యం లేక బురద గుంతలు, చిన్నచిన్న వాగులు ఉండడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉండగా వారికి ఎలాగైనా పండగకు కొత్త బట్టలు ఇవ్వాలని సంకల్పంతో ట్రాక్టర్ కిరాయి తీసుకొని ఆట్రాక్టర్ లో బట్టల సామాగ్రి వేసుకుని వారి ఊరికి వెళ్లి వారికి 40,000/-వేల రూపాయల విలువ చేసే బట్టలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో వారికి సోలార్ స్ట్రీట్ లైట్స్, మరియు ప్రతి ఇంటికి సోలార్ లైట్స్ అందజేస్తామని తెలిపారు. అలాగే



దోమతెరలు,మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఇంచార్జ్ ఆకుల ప్రతాప్, చింతల మనోహర్, మందారపు ఉదయ్ కుమార్, జంగము రాము, బూడిద సురేష్, రవి, స్వామి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన కార్మికునికి శుభాకాంక్షల వెలువ

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 30ః** భూపాల్ పల్లి మున్సిపల్ పరిధిమంజూరు నగర్ లోనీ, జిఎంఆర్ వెంచర్ నందు నివసిస్తున్న పరిటాల రమ గురువయ్య, సింగరేణి కాలరీస్ కంపెనీ నందు 34 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ, మంగళవారం రోజున పదవీ విరమణ పొందిన సందర్భంగా కేటీకే వన్ ఇంక్లైన్ వద్ద సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వివిధ కార్మిక సంఘాల నాయకులు హాజరై శాలువాలు, పూలమాలలు ,స్వీట్స్ అందజేసి సన్మానించడం జరిగింది. అనంతరం తమ స్వగృహంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమం మరియు షష్టిపూర్తి కార్యక్రమంలో జిఎంఆర్ నందనం వెంచర్ కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొని సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా వారి యొక్క తదుపరి జీవితం సంతోషంగా



కొనసాగాలని కోరుకున్నారు.

# అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు వృత్తి విద్య హెల్త్ కేర్ కోర్స్ పై అవగాహన

**చెన్నారావుపేట సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి)ః** చెన్నరావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ అండ్ కళాశాల విద్యార్థులకు హన్మకొండ చక్రవర్తి హాస్పిటల్ లో క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. వృత్తివిద్య హెల్త్ కేర్ ఒకేషనల్ కోర్స్ లో భాగంగా ఇంటర్న్ షిప్ అవగాహన హాస్పిటల్ లో పేషెంట్స్ కీ ట్రీట్మెంట్ ఎలా ఇవ్వాలి మరియు పేషెంట్స్ కీ బీపీ, షుగర్ టెస్ట్, మెడికషన్స్ పేషెంట్స్ కీ ఏమి యూస్ చేయాలి, బెడ్ మేకింగ్ ఎలా చేయాలి అనే అవగాహన వంటి అంశాలపై విద్యార్థులకు పది రోజులపాటు అవగాహన కల్పిస్తున్నామని ఒకేషనల్ హెల్త్ కేర్ ఉపాధ్యాయురాలు చెలుమల్ల.రమ్యశ్రీ తెలిపారు.ఈరోజు %బూూ% హైదరాబాద్ నుండి కోఆర్డినేటర్లు హాస్పిటల్ ని విజిట్ చేయడం జరిగింది,వారు స్టూడెంట్స్ కీ హెల్త్ కేర్ ఎడ్యుకేషన్ కోర్స్ లకు గురించి అవగాహన తెలిపారు, అలాగే స్టూడెంట్స్ అందరూ మెడికల్ ఫీల్డ్ లో త్వరగా జాబ్ లో సెట్ అవ్వాలి, ప్రజలకు



సేవలు అందిచాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిట్టా జ్యోతి ఒకేషనల్ కోఆర్డినేటర్ శివకుమార్ సమగ్ర శిక్ష అభియానన్ కోఆర్డినేటర్ రాజు హాస్పిటల్ నిర్వాహకుడు సూర్య తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ సమేతంగా బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొన్న

**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**



**నల్లబెల్లి /సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లానల్లబెల్లి మండల కేంద్రంలో మంగళవారం బతుకమ్మ ఉత్సవాలువైభవంగా నిర్వహించబడ్డాయి. తెలంగాణ ప్రత్యేక సాంప్రదాయాలకు నిదర్శనంగా నిలిచిన ఈ పండుగలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తన స్వగ్రామంలో కుటుంబ సభ్యులు పెద్ది స్వప్న, ధర్మిస్తా రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. బతుకమ్మ ఆడిన మహిళలకు శుభాకాంక్షలు తెలుపుతూ సాంస్కృతిక పండుగలను తరతరాలకు ఆచరించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై అవగాహన కార్యక్రమం



**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** రెండవ సాధారణ స్థానిక సంస్థల ఎన్నికలు, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై మంగళవారం వివిధ పార్టీల అధ్యక్షులకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో అధ్యక్షతన ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో అవగాహన కార్యక్రమం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఇందిర, సీనియర్ అసిస్టెంట్ జ్ఞానేశ్వర్, వివిధ పార్టీల నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు అండగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**తరిగొప్పుల సెప్టెంబర్ 30 ప్రజాజ్యోతి :** జనగామ జిల్లా డిసిసి అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు తరిగొప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి గౌడ్ సూచనతో, పోతారం గ్రామ శాఖ అధ్యక్షుడు పులి బాలయ్య ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం జరిగింది.పోతారం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పేదలకు అండగా నిలుస్తుందని, ప్రజల సమస్యల పరిష్కారమే పార్టీ ధ్యేయమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు తోడ్పాటు అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో పోతారం గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు సుంకు అంజయ్య, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పాకాల సాంబయ్య, ఆత్మ కమిటీ సభ్యులు గట్టుపల్లి ఉపస్వామి, మాజీ గ్రామ అధ్యక్షుడు లాయగల అంజయ్య, సీనియర్ నాయకులు కొంర్డ చెన్నయ్య, పాకాల అంజయ్య, పాకాల స్వామి, బెజ్జం రవి, మగ్గం యాదగిరి, లాగల ఐలయ్య, వంగపల్లి కరుణాకర్, ఎండబట్ల కుమార, సుంకు శ్రీనివాస్, బత్తుల యాదగిరి, సుంకు శ్రీను, బురగోని రవి, తాళ్లపల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండూరు గ్రామంలో పులి అంజయ్య ను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**రాయపర్తి సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతిః**వరంగల్ జిల్లా రాయపర్తి



మండలం కొండూరు గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పులి అంజయ్య కాలుకు గాయమై, హాస్పిటల్ లో చికిత్స తీసుకోని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా వారిని పరామర్శించి ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నరాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రంగు కుమార్ గౌడ్, పూస మధు, కొండూరు సర్పంచ్ కర్ర రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ కార్యకర్తలు గ్రామ స్థాయి నాయకులు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ సమన్వయము గా పని చేయాలి

**- ఎన్నికల నియామవళి పైన పూర్తి అవగాహన ఉండాలి-ప్రిపరేషన్, నిర్వహణ కి ప్రాధాన్యం**

**- జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయము గా పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకి సంబందించి నోడల్ అధికారులకు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధనల పైన శిక్షణ కార్యక్రమం మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జరిగింది ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరయ్యి మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్ బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.



నామినేషన్ల స్వీకరణ నుండి ఫలితాల ప్రకటన వరకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చెక్ లిస్ట్ తయారు చేసుకోవాలన్నారు మోడల్ కోడ్ ప్రతులు రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు అందించి వాటిని అమలు చేసేలా చూడడం, ఎన్నికల ఖర్చుకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించడం, మొదలగు అంశాల పైన ఎన్నికల నియమ నిబంధనలపైన పట్టు ఉండాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ మ్యాన్ పవర్, బ్యాలెట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, బ్యాలెట్ పేపర్ ముద్రణ తదితర ఎన్నికల నిర్వహణ బాధ్యత లను చేపట్టే నోడల్ అధికారులు తమ విధులను జాగ్రత్త గా నిర్వర్తించాలన్నారు ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా పరిషత్ అదనపు సిఈఓ సరిత, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏ ఆర్వో లు, మాస్టర్ ట్రైనర్ లు రామరాజ్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలలో సిపిఐ పార్టీ అభ్యర్థిని గెలిపించండి

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 30( ప్రజా జ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థిని ప్రజలు ఆదరించి గెలిపించాలని సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.మంగళవారం మండల కేంద్రంలోని ఖిలాషాపూర్ రోడ్ లో గల ఏఎస్ఆర్ గార్డెన్లో సిపిఐ పార్టీ మండల సహాయ కార్యదర్శి కందుకూరు మల్లేష్ అధ్యక్షత జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యుడు,మండల కార్యదర్శి కావటి యాదగిరి పాల్గొని మాట్లాడుతూ.సిపిఐ పార్టీ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని,కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిటిసి,జడ్పిటిసి లుగా సిపిఐ పార్టీ తరపున పోటీ చేయడానికి సంసిద్ధులుగా ఉండాలని అయన కోరారు.కమ్యూనిస్టులే గనుక లేకుంటే ప్రజలు,కర్షకులు, కార్మికులు,కూలీల కష్టాలు పట్టించుకునే నాథుడే కరువయ్యే పరిస్థితి నేటి సమాజంలో నెలకొందని అయన తెలిపారు. అందుకని రాబోయే స్థానిక



సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీ తరుపున పోటీ చేసే ఎంపీటీసీ,జడ్పిటిసి అభ్యర్థులను గెలిపించాలని అయన ప్రజల్ని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ పార్టీ మండల నాయకులు పసుల దానియేల్,ముప్పు ఎల్లయ్య, దామెర అబ్బయ్య,గుండ్ల మురళి, తుడి శ్రీనివాస్,పందుగ మల్లేష్, బిర్రు నాగేశ్వరావు,మడికంటి సోమన్న,తుడి బిక్షపతి,జెనిగల అంజయ్య,కొల్లూరి ప్రవీణ్,సాట్ల లక్ష్మి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీనగర్ గ్రామంలో ఘనంగా ముగిసిన సద్దుల బతుకమ్మ వేడుకలు

**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 30:** తెలంగాణ పూల పండుగ అయినటువంటి సద్దుల బతుకమ్మ పండుగను రేగొండ మండలం జూబ్లీ నగర్ గ్రామంలో మంగళవారం రోజు అంగరంగ వైభవంగా నిర్వాహకులు ఏర్పాటుచేసినటువంటిఆటస్థలాలలోమహిళామణులు,సోదరీమణులు యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నిర్వహించుకున్నారు.తెలంగాణ ప్రజలకు ప్రకృతి పట్ల ఉన్న ఆరాధనను,కృతజ్ఞత భావాలను సద్దుల బతుకమ్మ పండుగ సమాజానికి తెలియజేస్తుంది,అన్ని వర్గాల ప్రజలు ధన బీద తేడా లేకుండా సమిష్టిగా జరుపుకునే పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకం,తెలంగాణ ప్రజల జీవన విధానంలో నుంచి పుట్టిన ప్రకృతి పండుగ బతుకమ్మ పండుగ అని పంచాయతీ కార్యదర్శి గుండాల శంకర్ అన్నారు.ఈ సద్దుల బతుకమ్మ వేడుకలలో పంచాయతీ కార్యదర్శి గుండాల శంకర్ మహిళా మణులకు ఏ లోటు లేకుండా గ్రామ కమిటీ,ప్రజల సహకారంతో అన్ని తానై సద్దుల బతుకమ్మ పండుగను విజయవంతం చేశారు. ఈ



కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు శాడ రవీందర్ రెడ్డి, అలాగే గ్రామ పెద్దలు సుధాకర్, జెల్ల ప్రభాకర్,శనగల వెంకన్న,జంగేటి నరేష్,లెంకల రాఘవ రెడ్డి,గంట్ల వెంకటరమణారెడ్డి,లేంకల శ్రీనివాస్ రెడ్డి,మూలగుండ్ల శ్రీనివాస్,బత్తుల విష్ణు,గ్రామ యువత,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ కార్మిక సమాఖ్య (టికెఎస్) రాష్ట్ర కార్యదర్శిగా పడమటింటి యేసుపాదం



**దేవరుప్పుల, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి):-** దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామానికి చెందిన పడమటింటి యేసుపాదం తెలంగాణ కార్మిక సమాఖ్య (టి.కె.ఎస్) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికైనట్లు తెలంగాణ కార్మిక సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు కలకోటి రామన్న, రాష్ట్ర అధ్యక్షులు చిలుముల్ల సుజాత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా పడమటింటి యేసుపాదంకు నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం జనగామా జిల్లా ఇన్చార్జి బాధ్యతలు కూడా అప్పగించారు. రాష్ట్రంలో ఉన్న పోడు భూములకు పంచరాయి భూములకు అసైన్మెంట్ భూములకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇవ్వాలని వారు అన్నారు. తెలంగాణ కార్మిక సమాఖ్య బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కు సంపూర్ణ మద్దతిస్తుందని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును సద్వినియోగపరుచుకొని రాజ్యాధికారం వైపు పయనిద్దాం రండి అని అన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర కార్యదర్శి పడమటింటి యేసుపాదం మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సంఘటిత, అసంఘటిత అన్ని రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల హక్కుల సాధనకై నిరంతరం పోరాడుతానని అన్నారు. అక్టోబర్ 7వ తేదీన కార్మికుల హక్కుల సాధనకై నిర్వహించే మహా గర్జన చలో ఇందిరా పార్క్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కార్మిక సమాఖ్య రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల వేల బిజెపికి షాక్.

**బీఆర్ఎస్ లో చేరిన బిజెపి ప్రధాన కార్యదర్శి.**

**నల్లబెల్లి/ సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం ముచ్చింపుల గ్రామానికి చెందిన బీజేపీ



ప్రధాన కార్యదర్శి నల్లబెల్లి మేఘం, బీజేపీ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కండువా కప్పి పార్టీ లోకి వారికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కక్కెర్ల కృష్ణ, మాజీ సర్పంచ్ సువర్ణ ఎల్లాస్వామి, ప్రధాన కార్యదర్శి ధర్మారం సాంబయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోట్ల పవన్, పులి రవి, పసుల స్వామి, కక్కెర్ల సురేష్, బోట్ల శ్రీను, కొయ్యడ కుమారస్వామి, సోషల్ మీడియా కన్వీనర్ తాళ్లపెల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## లోకాన్సమస్తాసుఖినోభవంతు. శ్రీశ్రీశ్రీ మహాదేవి మాతాజీ..

**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్ 30:** కొత్తపల్లి గోరి లోని నవదుర్గ



ఆలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీశ్రీశ్రీ మహాదేవి మాతాజీ వారు ప్రజలందరు సుఖ సంతోషాలతో ఉండాలని నవదుర్గ ఆలయంలో హోమం (యజ్ఞం) చేయడం జరిగింది.యజ్ఞ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం మాట్లాడుతూ...కరువు కాటకాలు రాకుండా పంటలు సమృద్ధిగా పండి ప్రజలంతా సుఖ సంతోషాలతో, పిల్ల పాపలతో క్షేమంగా ఉండాలని దుర్గమాతను వేడుకున్నారు.ప్రతీ ఒక్కరిపై అమ్మవారి కరుణ, కృపా ఉండాలని....ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జనతా యూత్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్యారం టోర్నమెంట్ ప్రారంభం

**మహాముత్తారం సెప్టెంబర్ 30. ప్రజాజ్యోతిః**
మండల కేంద్రంలో దసరా పండుగ సందర్భంగా మండల స్థాయి క్యారం టోర్నమెంట్ కార్యక్రమం జనతా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ టోర్నమెంట్ పోటీలో దాదాపు 40 టీములు పాల్గొన్నట్లు జనతా యూత్ అధ్యక్షుడు పంగ తిరుపతి తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి అనేకమంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం పొంది మానసికొల్లాసం పొందుతామని అన్నారు. నేడు రెండవ రోజు క్యారం టోర్నమెంట్ ఫైనల్ ఉంటుందని అనంతరం విజేతలకు బహుమతుల



ప్రధానోత్సవం జరుగుతుందని వారు తెలియజేశారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండగ వేడుకలు

**- ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్న మహిళలు,యువత,చిన్నారులు**





**వాజేడు, సెప్టెంబర్ 30, (ప్రజాజ్యోతి):**
ప్రపంచమంతా దేవుళ్లను పూలతో పూజిస్తారు. కానీ పూలను పూజించే గొప్ప సంస్కృతి మన తెలంగాణ ఆడబిడ్డలది. తెలంగాణ ప్రజల సంస్కృతికి ప్రతిరూపంగా నిలిచే సద్దుల బతుకమ్మ పండుగను ఆడపడుచులు ఎంతో భక్తిశ్రద్ధలతో మండలంలోని అన్ని గ్రామాలలోని వాడవాడలో సోమ, మంగళవారాలలో ఘనంగా జరుపుకున్నారు. పూలను దేవతలుగా కొలిచే బతుకమ్మ పండగ వేడుకలు సెప్టెంబర్ 21 మహాలయ అమావాస్య నాడు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై తొమ్మిది రోజులపాటు మహిళలు ప్రతిరోజుకు ఒక ప్రత్యేకమైన నైవేద్యాన్ని గౌరమ్మ తల్లికి సమర్పించి బతుకమ్మ పాటలతో బతుకమ్మ చుట్టూ తిరుగుతూ చప్పట్లతో ఆడిపాడి 9వ రోజు సద్దుల బతుకమ్మను మిగతా రోజుల కన్నా భిన్నంగా తంగేడు పూలతో పాటు తీరొక్క(వివిధ రంగుల)పూలతో గుడి గోపురంల అందంగా పెద్దపెద్ద బతుకమ్మలను పేర్చి మహిళలు సాంప్రదాయ నూతన వస్త్రధారణలతో అందంగా ముస్తాబై బతుకమ్మలను ఎత్తుకొని మేళ్ల తాళ్లాలతో ఊరేగింపుగా బతుకమ్మ గద్దె వద్దకు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో... బంగారు గౌరమ్మ ఉయ్యాలో అంటూ... జాతర వాతావరణంతో చిన్న పెద్ద తేడా లేకుండా ఉత్సవంగా బతుకమ్మల చుట్టూ చప్పట్లతో, డీజే స్టెప్పులతో ఆడిపాడి ఏడాదికోసారి చందమామ... నువ్వొచ్చి పోవమ్మ చందమామ అంటూ...బతుకమ్మలను గోదావరి నది నీటిలో వదలడంతో ఉత్సవాలు ముగుస్తాయి. అనంతరం అక్టోబర్ 2న విజయదశమి నాడు హిందువులందరూ దసరా పండుగను జరుపుకుంటారు. ఈ కార్యక్రమాలలో మహిళలు, గ్రామ పెద్దలు, స్థానికులు, యువత, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరస్వామి కాలనీలో జరుగుతున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహాన్ని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులు పొందిన గౌరవ వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ %-%“శరన్నవరాత్రులు మన ఆధ్యాత్మిక, సాంస్కృతిక విశిష్టతకు ప్రతీక. దుర్గామాత శక్తి రూపిణి. చెడుపై మంచి సాధించే శక్తి, ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం ప్రసాదించే మహాశక్తి. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో ఐక్యతను, భక్తి భావాన్ని పెంపొందిస్తాయి. అందరూ భక్తిశ్రద్ధలతో పాల్గొని అమ్మవారి కృప పొందాలి” అన్నారు.తరువాత కాలనీవాసుల అభ్యర్థన మేరకు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 4.99 లక్షల రూపాయలు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు. అలాగే కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్



అధ్యక్షుడు కొంక హరిబాబు, కేఆర్ కృష్ణమూర్తి, మఱ్రి ప్రభాకర్, మహిళా అధ్యక్షురాలు శనిగరపు అనిత, కాలనీ వాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు

**హసన్‌పర్తి, సెప్టెంబర్-30 (ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం లో సంగాల సరోజన నిన్న గుండెపోటుతో కన్నుమూసిన ఘటనపై వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఈ రోజు వారి నివాసానికి వెళ్లారు. భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తరువాత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కొండపలక మణెమ్మ గారి ఇంటికి వెళ్లి



చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి సానుభూతి వ్యక్తం చేశారు.అదే విధంగా ప్రమాదవశాత్తు కాలు విరిగిన సంగాల థామస్‌ను కలిసిన ఎమ్మెల్యే నాగరాజు మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మార్క రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోదావరి ఉగ్రరూపం

**- గంట గంటకు పెరుగుతున్న వరదలు**

**- రెండో ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తున్న గోదావరి**

**- పంటలు నష్టపోయి ఆందోళన చెందుతున్న అన్నదాతలు**





**వెంకటాపురం,సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :**అల్పపీడన ధోరణి ప్రభావంతో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా గోదావరి ఉగ్రరూపం దాల్చింది.ఎగువ ప్రాంతాల్లో ఉన్న ప్రాజెక్టుల గేట్లు ఎత్తడం వల్ల వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.మంగళవారం మధ్యాహ్నానికి రెండో ప్రమాద హెచ్చరిక దాటడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.ముంపు ప్రాంతాల ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు.గోదావరి వరదల కారణంగా ములుగు జిల్లా వెంకటాపురం మండల వ్యాప్తంగా గోదావరి పరివాహక ప్రాంతాలలో రైతులు సాగుచేసిన వందల ఎకరాల మిర్చి పంటలు నీటిలో మునిగిపోయాయి.చేలల్లో ఉంచిన వ్యవసాయ పరికరాలు గల్లంతయ్యాయి.గంట గంటకు పెరుగుతున్న వరదలతో అన్నదాతల్లో ఆందోళన నెలకొంది.తమ కష్టార్జితం నీటిపాలైందని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఖర్చు చేసిన వ్యాయం తిరిగి రాదని,ఆర్థిక ఇబ్బందులు తప్పవని మదన పడుతున్నారు.చేలల్లో నాటిన మొక్కలు మరో రెండు రోజులపాటు నీటిలోనే ఉంటే ఎందుకు పనికి రాకుండా పోయే ప్రమాదం ఉంది.ఇప్పటికే ఎకరాకు రూ.50 వేల వరకు పెట్టుబడి వెచ్చించారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం వెంటనే స్పందించి వరదల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

## కోరోకేర్ సెంటర్ ప్రారంభం

**పరకాల, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి):**
పరకాల పట్టణంలో సోమవారం కోరమాండల్ వారి కోరోకేర్ సెంటర్ ప్రారంభం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఏరియా మేనేజర్ శివ కోటిరెడ్డి ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ రైతులకు పురుగు మందులు అందుబాటులో ఉండే విధంగా కోరకేర్ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. రైతులకు కావలసిన ప్రతి ఒక్కటి కోరకేర్ సెంటర్ లోనే అందుబాటులో ఉంటుందని పరకాల ప్రాంత రైతులు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల స్టోర్ మేనేజర్ మైన రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





## అమ్మవారిని దర్శించుకున్న కుడా చైర్మన్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 30,(ప్రజా జ్యోతి):**
దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆత్మకూరు మండలం పెద్దాపురం, గూడెప్పాడు, ఆత్మకూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గా అమ్మవార్లను దర్శించుకున్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి . అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరారు.



# జన హృదయనేత మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు

**టి ఆర్ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు హింగే భాస్కర్**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ ను హన్మకొండ వారి నివాసంలో కలిసి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు రక్షణ సమితి హన్మకొండ ఉమ్మడి కరీంనగర్ జిల్లాల అధ్యక్షులు ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన హింగే భాస్కర్ సతీష్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ, రైతు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలిచే నాయకుడిగా సతీష్‌కుమార్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# సరైన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలి

**-తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల -ఎస్సై అక్కెనపల్లి ప్రవీణ్ కుమార్**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):** ఎల్కతుర్తి మండల పోలీస్ స్టేషన్ ఎస్సై అక్కెనపల్లి. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ,, రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు ఐదు దశల్లో జరగనున్నాయి. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లోఎంపీటీసీ, జడ్పిటిసి,సర్పంచ్,వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించబడతాయి. నామినేషన్ ప్రక్రియ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన అక్టోబర్ 9 నుంచి ప్రారంభమై నవంబర్ 11తో ముగుస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ నేటి (9 అక్టోబర్ 2025) నుంచి అమల్లోకి వచ్చింది. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు అమలులో ఉంటుంది. ఎన్నికల కోడ్ అమలులోనప్పుడు ప్రభుత్వ పథకాల అమలుపై ఆంక్షలు ఉంటాయి.అత్యవసర చర్యగా అక్రమ నగదు రవాణాను అరికట్టడానికి ప్రభుత్వం ఖచ్చిత నిబంధనలు తీసుకుంది: ఒక సాధారణ వ్యక్తి గరిష్టంగా రూ. 50,000 వరకు మాత్రమే నగదు తీసుకు వెళ్లవచ్చు. ఎన్నికల కమిషన్ సూచించిన మొత్తానికి ఒక్క రూపాయి ఎక్కువ ఉన్నా, సరైన పత్రాలు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేస్తారు. ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే సంబంధిత అధికారులు ఆదాయపు పన్ను (ఇన్కమ్ టాక్స్), జీఎస్టీ అధికారులకు తెలియచేసి, ఆ డబ్బును కోర్టు బంధనంలో జమ చేస్తారు. తక్కువ మొత్తంలో దొరికిన డబ్బును రెవెన్యూ అధికారుల వద్ద జమ చేయవచ్చు.ప్రజాప్రతినిధులు సాధారణ ప్రజలు ఈ నియమాలను కఠినంగా పాటించాలని, అనవసర ఇబ్బందులు లేకుండా సరైన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని ఎల్కతుర్తి ఎస్సై ఏ ప్రవీణ్ కుమార్ తెలియజేశారు.

# మహా రుద్రయాగానికి సోదా సహకారం

**పరకాల, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి):** పరకాల పట్టణంలోని శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానంలో నవంబర్ 3న కార్తీక మాస మహా రుద్రయాగ మహోత్సవం జరగనుంది. ఈ మహోత్సవానికి కావలసిన ఏర్పాట్లలో భాగంగా, మహా రుద్రయాగ కమిటీ సభ్యులు హనుమకొండలోని తన నివాసంలో పరకాల మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సోదా రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "మహా రుద్రయాగానికి నా వంతు సహకారాన్ని తప్పకుండా అందిస్తాను. ప్రత్యేకంగా యాగశాలలో కావలసిన సౌండ్ సిస్టమ్‌ను నేను ఏర్పాటు చేస్తాను," అని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, మహా రుద్రయాగ కమిటీ సభ్యులు



ఎర్రం లక్ష్మణ్, పిట్ట వీరస్వామి, పంచగిరి శ్యామ్, గందె రవి, ఆలయ డైరెక్టర్ తోట రవి తదితరులు పాల్గొన్నారు.

# కౌకొండ, సర్వాపూర్ లో సద్దుల బతుకమ్మ



**పరకాల, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా నడికూడ మండలంలోని కౌకొండ, సర్వాపూర్ గ్రామాలలో మంగళవారం తిరక్క పూలతో ఆడపడుచులు బతుకమ్మను అలంకరించి గౌరమ్మను పూజించి ప్రకృతిని ఆరాధించే సద్దుల బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామాలు విద్యుత్ దీపాలతో ఆడపడుచులు సాంప్రదాయబద్ధంగా రంగురంగుల దుస్తులను ధరించి చిన్న పెద్ద తేడా లేకుండా మహిళలంతా ఉత్సాహంగా బతుకమ్మలు పట్టుకుని ఒక దగ్గరికి చేరి ఒక్కేసి పువ్వేసి చందమామ అంటూ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ గ్రామాలలో మహిళల ఉత్సాహం దర్శించదగినట్లుగా కనిపించింది. పూలు, పాటలు, పరవశించిన వాతావరణం గ్రామాలన్నీ పండగ హర్షాలతో మార్మోగిపోయాయి. పండగ వాతావరణం లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దామెర పోలీసులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ నాయకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొని ఆనందంగా వీక్షించారు.

# పరకాల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

**పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌కు తీవ్ర గాయాలు**







**పరకాల, సెప్టెంబర్ 30, (ప్రజా జ్యోతి):**హన్మకొండ జిల్లా పరకాల–హన్మకొండ ప్రధాన రహదారిపై కామారెడ్డిపల్లి వద్ద కంకర లోడుతో వెళు తున్న ఓ లారీ అదుపుతప్పి ఒక గొర్ల కాపరిని ఢీ కొట్టి, తర్వాత ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రవీందర్‌తో పాటు మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. రవీందర్ పరకాల పోలీస్ స్టేషన్‌లో విధులు ముగించుకుని తన సొంత గ్రామమైన శాయంపేట మండలంలోని పత్తిపాకకు ద్విచక్ర వాహనంపై వెళ్లుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గాయపడిన ఇద్దరిని అత్యవసర చికిత్స నిమిత్తం హాస్పిటల్‌కు తరలించారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దీనిపై పూర్తి సమాచారం అందాల్సి ఉంది.

# చెట్లు నాటితేనే పర్యావరణ రక్షణ సాధ్యం

**పవర్ గ్రిడ్ డీజీఎం రాములు**



**దామెర, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):** చెట్లు నాటితేనే పర్యావరణ రక్షణ సాధ్యమవుతుందని పవర్ గ్రిడ్ డీజీఎం రాములు తెలిపారు. మంగళవారం దామెర మండలం ఒగ్లాపూర్ గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పాఠశాల ప్రాంగణంలో పిచ్చి మొక్కలను తొలగించి చెట్లు నాటారు. ఈ సందర్భంగా డీజీఎం రాములు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి, దాన్ని సంరక్షిస్తేనే పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పవర్ గ్రిడ్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించిన స్వచ్ఛ భారత్ హరితహారం కార్యక్రమం విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కేతిపెల్లి శ్రీధర్ రెడ్డి, కిన్నెర రమేశ్ అర్జున్, సోనాజి, సురేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# దుర్గా మాత దీవెనలు ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్30:**దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై కలిగి, దినదినాభివృద్ధి చెందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం స్వగ్రామం బుద్దారంలో దుర్గా మాత పూజలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు.అమ్మవారి కృపతో ప్రజలంతా దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు దుర్గా దేవిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## గ్రామానికి సేవ చేసేందుకే ముందుకు వస్తున్నా

### - యువ సర్పంచ్ అభ్యర్థి జరుపుల గీత.



**శాయంపేట సెప్టెంబర్ 30 ప్రజా జ్యోతి ః** నాయకత్వం కోసం కాదు. గ్రామానికి సేవ చేసేందుకు ముందుకు వస్తున్నాననీ సూర్యనాయక్ తండా గ్రామానికి చెందిన యువ సర్పంచ్ అభ్యర్థి జరుపుల గీత అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన గ్రామ పంచాయతీల రిజర్వేషన్ ప్రక్రియలో భాగంగా మండలంలోని సూర్య నాయక్ తండ సర్పంచ్ ఎస్టీ మహిళ రావడం జరిగింది.కన్నతల్లి లాంటి ఊరు కోసం ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ బరిలో నిలిచి, గెలిచిన తర్వాత సామాన్య ప్రజలకు సేవ చేసేందుకు యువ సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉంటానని రాజకీయాల్లో నా వంతు పాత్ర పోషించేందుకు సిద్ధంగా ఉన్నానని సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధిలో పాలుపంచుకొని కన్నతల్లి లాంటి ఊరుకి నా వంతు కృషిగా పని చేసి ఆచరణలో చూపెడతాననీ గ్రామానికి సేవ చేయాలనే దృక్పథంతోనే సర్పంచ్ బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.ప్రజలు ఆశీర్వదిస్తే తప్పకుండా సర్పంచ్ గా పోటీ చేసి విజయం సాధించి గ్రామాభివృద్ధిలో పాలుపంచుకుంటానని అన్నారు.

## శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

### ఆంక్షపూర్‌లో హనుమాన్ యూవ సేవా యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**తరిగొప్పుల సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి) :** ఆంక్షపూర్‌హనుమాన్ యూవ సేవా యూత్ ఆధ్వర్యంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఆంక్షపూర్ గ్రామంలో భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా నిర్వహించబడ్డాయి. దేవి మండపం లో ప్రత్యేక పూజలు, హెూమాలు, అర్చనలు భక్తి శ్రద్ధలతో జరిపి, గ్రామం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది.ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది అలాగే డుబ్బుల కథ చెప్పియ్యడం తో కార్యక్రమం విజయవంతంగా జరిగింది .యూత్ సభ్యులు అమ్మవారి భక్తి, స్మరణ, సేవ, శుభ ఆశీర్వాదంతో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు విస్తృతంగా పాల్గొని భక్తి ఉత్సాహంతో శ్రీదేవి అమ్మవారిని దర్శించుకున్నారు. సేవా భావంతో ముందుకు వచ్చిన యువతను అందరూ ప్రశంసించారు. యూత్ సభ్యులు రచ్చ శివ, భాస్కర చారి, తిరుపతి రాజు, రజినీకాంత్, వీరేందర్, అనిల్, రమేష్, హరీష్, బాలు, రంజిత్, బాలరాజ్ రజినీకార్ రాకేష్ సాగర్ విక్రాంత్ సాంబరాజు గ్రామస్తులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామదేవతలకు పూజలు

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్30ః**
కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారంశుక్ల అష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా పంచామృత అభిషేకం త్రివేణి సంగమ జలాభిషేకం అనంతరం పట్టు వస్త్రాలతో గ్రామ దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షులు మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, కమిటీ సభ్యులు రౌతు కిషోర్,రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



## సేవాదళ్ జెండాను ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు చందర్

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ : (ప్రజా జ్యోతి):**
జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ ఆధ్వర్యంలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ ఆదేశాల మేరకు ప్రతినెల చివరి మంగళవారం రోజున జెండా పండుగ హనుమకొండ బాల సముద్రం నందు నిర్వహించారు. జెండాను జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో ప్రతి ఒక్కరు ముందుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు సముద్రాల సోమయ్య, రాష్ట్ర



సేవాదళ్ ఇన్స్ట్రక్టర్ పల్లపు యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు నిట్టె బాలరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు గోవిందు హనుమహా, జిల్లా జనరల్ సెక్రెటరీ తాటికొండ ప్రసాద్, పశ్చిమ నియోజవర్గ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు, తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాల్లో దర్శించుకున్న మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పొన్నం అనూప్ గౌడ్

**ఎల్కతుర్తి సెప్టెంబర్ 30 (ప్రజా జ్యోతి):**
దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండలంలోని జగన్నాధపూర్, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని దుర్గామాత అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించిన ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పొన్నం అనూప్ గౌడ్.ఆయనతోపాటు ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్,సుకినే సంతాజి, డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు, సింగిల్ విండో సొసైటీ డైరెక్టర్, ముప్పు, మహేందర్,యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ, మండ సుమన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు,అంబాల శ్రీకాంత్ (బక్కి), శనిగరం వెంకటేష్, జీల్గుల మాజీ సర్పంచ్,రావుల రమేష్, రాంభూపాల్ రెడ్డి, రఘురాం గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు,ముప్పు శ్రీనివాస్,వల్లభాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు



కట్కూరి,గౌతమ్, ఎల్కతుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్,గోడిశాల వినయ్,గోడిశాల నరేష్, మార్కెట్ డైరెక్టర్లు, గోడిశాల రాజయ్య, దాట్ల,ప్రవీణ్,బండి సుధాకర్,నాయకులు, మొలుగు భాస్కర్, కొమురయ్య,అభిలాష్, కార్తీక్,మణికిరణ్, అంబాల జగన్,పూర్ణ చందర్,యువరాజ్, చదిరం రాజు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా(రావణ వధ) ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

### - ఉత్సవాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశం

**వరంగల్, సెప్టెంబర్ 30(ప్రజాజ్యోతి):**
నగరంలోని ఉర్సు గుట్ట రంగలీల మైదానం వద్ద సద్దుల బతుకమ్మ, దసరా ఉత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సాయంత్రం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, డిసిపి షేక్ సలీమా, ఏఎస్పి శుభం ప్రకాష్ లతో కలిసి రంగలీల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమగు ఏర్పాట్లు చేయాలన్నారు. దసరా పర్వదినం సందర్భంగా రంగలీల మైదానంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరుగుతున్న దృష్ట్యా అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధితో



ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, బల్దియా అధికారులు మరియు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో మహా అన్నదానం

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్30ః**
గణపురం మండలం ధర్మారావుపేట దుర్గదేవి శరన్నవరాత్రుల వేడుకలలొ 9వ రోజు మహా అన్నదాన కార్యక్రమం గ్రామానికి చెందిన సింగం రాధమ్మ రాజవిరు కుటుంబం ముందుకు రావడం జరిగిందనీ సేవ సమితి అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ తెలిపారు.మొదటగా అమ్మవారిని మహా దుర్గ అవతారంగా అలంకరణ చేసి పూజది కార్యక్రమం నిర్వహించి అనంతరం అన్నప్రసాద వితరణ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలొ సింగల్ విండో డైరెక్టర్ పూజారి రాజేందర్ మాజీ సర్పంచ్ గంపల రవీందర్ గ్రామస్తులు ఆకుల రవీందర్ వాలా నర్సింగరావు ఆరెందల శంకరయ్య ఆకుల శ్రీనివాస్ సమితి సభ్యులు ఆకుల దామోదర్ బెనికి రాజేందర్ దూలం శంకర్



పనికెలశివ కృష్ణ రత్నం మొగిలి కడారి బాబు తదితరులు పాల్గొన్నారు.

## గణపురంలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**9 వ రోజుఘనంగా దుర్గా మాత కు పూజలు**

**దుర్గాదేవి అవతారంలో భక్తులకు దర్శనం**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్30:**
గణపురం మండల కేంద్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు తొమ్మిదవ రోజు మంగళవారం ఘనంగా జరిగాయి.దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 9వ రోజు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు వినయ్ ఆధ్వర్యంలో అమ్మవారిని పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రకాల ప్రసాదాలను అమ్మవారికి సమర్పించారు అనంతరం దుర్గామాత, దుర్గాదేవిఅవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పూజా కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనగా అనంతరం అమ్మవారి భక్తులకు తీర్థప్రసాదాలను ఆశీర్వచనాలను అర్చకులు వినయ్ అందజేశారు.

## సద్దుల బతుకమ్మ వేడుకల్లో కుడా చైర్మన్ ఇనగాల



**ఆత్మకూరు,సెప్టెంబర్30, (ప్రజా జ్యోతి):**ఆత్మకూరు మండలం నిరుకుళ్ళ గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొని ఆడపడుచులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపి ఉత్తమ బతుకమ్మల మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం దుర్గామాతను దర్శించుకొని కోలాటం మహిళలకు కూడా ట్రస్టు ద్వారా చీరలను పంపిణీ చేశారు. అక్కడి నుండి పెంచికలపేట గ్రామంలో సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని మహిళలకు శుభాకాంక్షలు తెలియచేశారు.

## బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే ప్రత్యేక సాంస్కృతిక పండుగ

**ఐ ఎమ్మెల్యే నాగరాజు**

**హసన్‌పర్తి, సెప్టెంబర్ 30 (ప్రజాజ్యోతి):**వంగపహాడ్ గ్రామ శివారు చెరువు కట్ట వద్ద సద్దుల బతుకమ్మ వేడుకలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుని మహిళలు ఘనంగా ఆహ్వానించి శాలువాతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మహిళలతో కలిసి ఆడిపాడి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ%-%"బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే సాంస్కృతిక పండుగ. మహిళల గౌరవం, భక్తి, ఆరాధనల సమ్మేళనం ఈ బతుకమ్మ. ప్రకృతి పట్ల ప్రేమ, పర్యావరణ పరిరక్షణ సందేశం కూడా ఈ పండుగ ద్వారా వెలువడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా గుర్తించి ఎక్కడ చూసినా పూలతో ముస్తాబు అయ్యే వేదికల ద్వారా తెలంగాణ ఆధ్యాత్మికతను, సంప్రదాయాలను ప్రతిబింబిస్తోంది. గ్రామీణాభివృద్ధి, మహిళా శక్తివికాసం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను. ప్రజల మధ్య స్నేహం, సౌభ్రాతృత్వం మరింత బలపడాలని కోరుకుంటున్నాను. అందరికీ నా హృదయపూర్వక సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళామణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శ్వేత లక్ష్మీ వారాహి ఆలయంలో సామూహిక కుంకుమార్చన

**రేగొండ ప్రజాజ్యోతి సెప్టెంబర్ 30:**
దుర్గాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్వేత లక్ష్మీ వారాహి ఆలయంలో ఉపాసకులు వేణుగోపాల్ ఆధ్వర్యంలో మంగళవారం సామూహిక కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. నవరాత్రుల్లో భాగంగా 9వ రోజు అమ్మవారు మహా గౌరీ స్వరూపంలో దర్శనమిచ్చారు.ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో కుంకుమార్చన లో పాల్గొని పూజలు చేశారు.అనంతరం అమ్మవారి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద స్వీకరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిదర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పున్నం లక్ష్మీ, మాజీ ఎంపీటీసీ మైస



సుమలత, భవాని మాల ధారణ స్వాములు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**- ఎన్నికలలో అధికారుల పాత్ర కీలకం - ఎక్కడ పొరపాట్లకు ఆస్కారం ఇవ్వద్దు**

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**




**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా,ప్రశాంతంగా నిర్వహించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ దివాకర స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పై ఏఎస్పీశివం ఉపాధ్యాయ అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జీ,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, ములుగు ఆర్డీఓ వెంకటేష్,నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ఎన్నికల ఏర్పాట్లకు సంబంధించిన అంశాలపై నోడల్అధికారులుపూర్తిఅవగాహన కలిగి ఉండాలన్నారు.ఎన్నికల విధులు ఎంతో కీలకమైన వని,ఎక్కడా ఏచిన్న పొర పాటు జరగకుండా అన్ని జాగ్రత్తలతో సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురికావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేవిధంగా నగదు,మద్యం, పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని,ఇతర వస్తువుల సీజ్ చేసిన సందర్భాల్లో అన్నిబృందాలు సమన్వయం చేసుకోవాలని సూచించారు.జిల్లాలోని చెక్ పోస్టులలో వాహనతనిఖీలు నిష్పక్షపాతంగాపకడ్బంధీగా జరిగేలా చూడాలన్నారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్టులు నిర్ణీత ఫార్మాట్ లో సమర్పిచాలని తెలిపారు.ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు.నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాలస్వీకరణ నుండి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యేవరకుఅధికారులుఅప్రమత్తంగాఉంటూ తమకుఅప్పగించినవిధులనుసమర్థవంతంగానిర్వహించాలన్నారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై అవగాహన తెచ్చుకోవాల తెలిపారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలనిసూచించారు.ల్లాలోమ్యాన్‌పవర్ మేనేజ్మెంట్,బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్,ట్రాన్స్ పోర్ట్ మేనేజ్మెంట్,శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్‌లైన్ %ఽ% కంప్లైంట్స్ రెడ్రెస్సల్,వెబ్‌కాస్టింగ్ తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు ములుగు జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్ష పాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతివిభాగానికి నోడల్ అధికారులను నియమించామని,ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతా యుతంగా నిర్వర్తించాలని అన్నారు.ప్రజల్లో నమ్మకాన్ని పెంచేలా ఎన్నికల నిర్వహణ జరగాలి.శాంతియుత, స్వేచ్ఛాత్మక,పారదర్శక ఎన్నికలకై ప్రతి ఒక్కరు కృషి చేయాలని స్పష్టం చేశారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉన్నందున అందరూ పాటించాల్సిన నిబంధనలను గుర్తుచేశారు. అధికారుల తీరుపై ఎలాంటి విరోధాలు వచ్చినా,కఠిన చర్యలు తీసుకోవడంలో వెనుకాడబోమని హెచ్చరించారు.అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగుతూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.జిల్లా ప్రజలు ఎన్నికల నియమావళిని పాటించి,శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించు కోవాలని అన్నారు.ఈ సమావేశంలో డిపిఓ దేవ రాజు,సిపిఓప్రకాశ్,ఆర్టీఓశ్రీనివాస్,ఎల్డిఎంజయప్రకాష్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దామెర మండల కేంద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**గంగమ్మ చెంతకు గౌరమ్మ**

**దామెర, సెప్టెంబర్ 29 (ప్రజాజ్యోతి):**
దామెర మండల కేంద్రంలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు జరిగాయి. పూలను దైవంగా భావిస్తూ ప్రకృతిని కాపాడుతూ మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే గొప్ప పండుగ సద్దుల బతుకమ్మ వేడుకలు ముగింపు దశకు చేరుకున్నాయి. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పాటిస్తూ ప్రతి ఇంట్లో జరుపుకునే గొప్ప పండుగ సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు దామెర మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వాహకులు ఏర్పాటు చేసినటువంటి సెంటర్లలో మహిళామణులు, సోదరీమణులు పెద్ద



సంఖ్యలో పాల్గొని ఎంగిలి పూలతో మొదలై సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులు తీరొక్క పువ్వులతో గౌరమ్మను పూజిస్తూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను గౌరవిస్తూ ప్రతి ఇంటిలో జరుపుకునే పండుగను తెలంగాణ సాంప్రదాయ జానపద పాటలతో సోదరీమణులు నృత్యాలు చేస్తూ గౌరమ్మను కొలుస్తూ తమ భక్తిని చాటుకున్నారు. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసినటువంటి బతుకమ్మ ఆటస్థలాలను పోలీసులు పరిశీలించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పకడ్బందీగా జరిగాయి.